విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

జగన్‌వి సాహసోపేత కార్యక్రమాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దుగ్గిరాల : దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సాహసోపేతమైన కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వహిస్తున్నారని మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చింతలపూడిలో శనివారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా పథకం హక్కు పత్రాలు అందజేసారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ హనుమంతరావు, శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం లబ్దిదారులకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం హక్కు పత్రాలను అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి లబ్దిదారులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి భూవివాదాలకు తావు లేకుండా, భూమి ఉన్నంత కాలం రైతుకు రక్షణగా నిలుస్తుందని అన్నారు. ఎప్పుడో 125 సంవత్సరాల క్రితం బ్రిటీష్ వారి కాలం నాటి సర్వే తర్వాత దేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తిస్థాయి రీ సర్వే నిర్వహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పూర్తిస్థాయి సాంకేతిక వివరాలతో కేవలం జీపీఎస్ నంబర్ ద్వారా రైతులు గ్రామాల్లోని పొలాల హద్దులను గుర్తించగలుగుతారని అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని అంకితభావంతో నిర్వహించిన సర్వేయర్లను, రెవిన్యూ అధికారులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజకుమారి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, ఎండీఓ కుసుమ శ్రీదేవి, తహశీల్ధార్ కె.మల్లేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్న పేదలందరికీ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగంగా చేసుకోవాలని, అందుకు నగరపాలక సంస్థ, హౌసింగ్ డిపార్ట్మెంట్లు సంపూర్ణ సహకారం అందిస్తాయని నగర కమిషనర్ కీర్తి తెలిపారు. శనివారం బుడంపాడు 2,3 జగనన్న లే అవుట్స్‌లో ఇళ్ల నిర్మాణాల పురోగతిని గృహ నిర్మాణ శాఖాధికారులతో కలసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి, డిసెంబర్ చివరి నాటికి గృహ ప్రవేశాలు చేసేలా చూడాలన్నారు. లే అవుట్‌కు వచ్చే ప్రధాన రహదారికి టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని, కాంట్రాక్టర్‌తో మాట్లాడి వర్క్ ఆర్డర్ ఇచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. పర్యటనలో నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, డి.ఈ.ఈ. హనీఫ్, హౌసింగ్ ఈ.ఈ. శంకరరావు, హౌసింగ్ డి.ఈ.ఈ. సత్యనారా యణ, ఏ.ఈ. సత్యనారాయణ, సచివాలయ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు రూ.5 లక్షలు అందించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇచ్చి గృహ నిర్మాణానికి తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం సరిపోవటం లేదని, ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన పొన్నూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులకు కరపత్రాలను పంచి సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో విరివిగా పాల్గొని జయప్రదం చేయలని కోరారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని భవిత కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక కార్యకర్త శరణం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైకల్యంతో ఎన్నో అవరోధాలను కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు మనం చేయూతనివ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక పథకాలతో పాటు అనేక వసతులను కల్పించడం అభినందనీయమని అందుకు ఉదాహరణ 'భవిత' కేంద్రాలేనని పేర్కొన్నారు. కేంద్రంలోని చిన్నారులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు బి.విజయ కుమారి, ఇనగంటి సుబ్బారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మలబార్‌లో 'మైన్ డైమండ్' షో ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో శనివారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జరిగే 'మైన్ డైమండ్'షో ఎగ్జిబిషన్‌ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ సతీ మణి మద్దాళి పూర్ణిమ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్ణిమ, మట్టుపల్లి సునీత, మోడల్ కుసుమ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లో మహిళలకు ఇష్టమైన మంచి మోడల్స్ ఉండటం వలన కష్టమర్లు మలబార్ గోల్డ్ షోరూమ్‌నే ఇష్టపడుతున్నట్లు తెలిపారు. క్వాలిటీ డైమండ్స్... అందమైన మోడల్స్ ఇక్కడ దొరకటం గొప్ప విషయమన్నారు. తమ వార్షిక ఆదాయంలో 5శాతం వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించటం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం షోరూమ్ హెడ్ నదీర్ మాట్లాడుతూ రోజు ధరించే నగలు... వివాహ భరణాలు... లైట్ వెయిట్ ఆభరణాలు... పురుషుల ఆభరణాలు... ప్లాటినం ఆభరణాల సముదాయమే మా ప్రత్యేకత అని చాటుకున్నారు. వినియోగదారులకు నచ్చే విధంగా అన్ని రకాల మోడల్స్ కేవలం గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లోనే దొరుకుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ వరప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి రక్తదాత కావాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భవిష్యత్తులో ఆరోగ్యకరమైన రక్తం అన్ని వేళలా అందుబాటులో ఉండాలంటే ప్రతి విద్యార్థి స్వచ్ఛంద రక్తదాతగా మారాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మానవత కో- కన్వీనర్ సలీం మాలిక్ తెలియజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న కైట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానంపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. సలీం మాలిక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి రక్తం గ్రూపు నిర్ధారించడంతోపాటు రక్తదానం గురించి అవగాహన కల్పించే విషయాలను పాఠ్యపుస్తకాలలో చేరిస్తే భవిష్యత్తులో ప్రతి విద్యార్థి రక్తదాత అవుతారన్నారు. రక్తదాన ఉద్యమంలో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థికి రక్తం గ్రూపు నిర్ధారణ చేయించాలని కోరారు.

ఘనంగా గీతా జయంతి మహోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగర పరిధిలోని బాపూజీ విశ్వవిద్యాలయంలో గీతా జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విశ్వవిద్యాలయం చైర్మన్ యర్రకుల తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి ఉపదేశించిన భగవద్గీత ఆనాటి కాలమాన పరిస్థితులకే కాకుండా నేటి మానవాళి సైతం తప్పక అనుసరించి తీరాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ దేశాలు మెచ్చిన గ్రంథం భగవద్గీత ఒకటని, నేటితరం పఠించదగిన గ్రంథమని అందుకే తమ బాపూజీ విశ్వ విద్యాలయంలో గీత జయంతి ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు. సీతానగరం చిన్న జీయర్ స్వామివారి శిష్య బృందం ఆధ్వర్యంలో గీత పారాయణం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూజీ విశ్వవిద్యాలయం కరస్పాండెంట్ యర్రకుల సుజాత, ప్రిన్సిపల్ ఏ.సుబ్బారావు, అడ్మిన్ ఆనందరావు, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి

విశాలాంధ్ర-తెనాలి : మండలంలోని సోమసుందరపాలెంలో గల హిందూ శ్మశాన వాటికను రూ.9లక్షలతో అభివృద్ధి చేశారు. ఆధునీకరించిన స్మశాన వాటికను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం సందర్శించి అక్కడ నిర్మించిన పరమ శివుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో కాలంగా నిరాదరణకు గురైన హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేశామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరం మరమ్మతులు

విశాలాంధ్ర-తాడేపల్లి: పట్టణంలోని ఎస్సీ కాలనీలో సీయోను ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ అభ్యర్థన మేరకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరమ్మతులు చేయించి, పునః నిర్మాణం చేయించారు. మందిరం గోడలు పూర్తిగా పాడైన స్థితిని పట్టణ పార్టీ నాయకత్వం ద్వారా నారా లోకేష్‌కి చర్చి నిర్వాహకులు తెలిపారు. వెంటనే మందిరం మరమ్మతులు చేయించి ఇస్తానని లోకేష్ హామీ ఇచ్చారు. పూర్తిగా పాడిన చర్చి గోడలను తొలగింపజేసి, పిల్లర్లు వేసి, గోడ కట్టించి, మూడు గోడలకు ప్లాస్టింగ్ చేయించి, రంగులు వేయించారు. ఈ సందర్భంగా సీయోను ప్రార్థన మందిరం నిర్వాహకులు వెలుగు కృష్ణ పాస్టర్, జయంపు రాంబాబు, యాకసిరి కృష్ణ, కామకగిరి పోలయ్య, మాణిక్యాల లక్ష్మయ్యలు లోకేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

దివ్యాంగులకు చేయూతనిద్దాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు మనం కూడా చేయూతనిద్దాం, వారికి ఆసరా ఇచ్చి అభిమానిద్దాం, గౌరవిద్దామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మద్దాలి గిరిధర రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవిన్యూ కల్యాణ మండపంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర రావు, మహమ్మద్ ముస్తఫా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముస్తఫా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని భావిస్తున్నానన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆశ్రయమిచ్చి గౌరవంగా జీవిస్తూ సాధారణ ఉద్యమంలో భాగమై అన్ని హక్కులు పొందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు లాప్టాప్‌లు, ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఆటలు పోటీలలో విజేతలకు ప్రైజులు, సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంధ సేవల సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రొవిజనల్ సీనియారిటీ లిస్ట్ విడుదల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత నెల 26న జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నిర్వహించిన మెడికల్ ఆఫీసర్స్ నియామకాలకు సంబంధించిన ప్రొవిజనల్ సీనియారిటీ లిస్ట్ http://guntur.ap.gov.in నందు పొందుపరచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్‌ఓ)డాక్టర్ సుమయా ఖాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తగు ధ్రువపత్రాలతో ఆదివారం 4గంటల లోపు గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నందు సమర్పించాలని ఆమె కోరారు.

యువతకు వైసీపీ పాలన శాపం : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ ప్రభుత్వం చేసే కక్షపూరిత చర్యలతో ఆంధ్ర యువత జీవితాలు చీకటిగా మారిపోయాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ తెలంగాణకు పోవడానికి కారణం ఏమిటో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదన్నారు. ఎంపీ గల్లా జయదేవ్ రాష్ట్ర విభజన చట్ట హామీలు గురించి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు గురించి పార్లమెంట్ వేదికగా బలంగా సూటిగా స్పష్టంగా నిలదీసి ప్రశ్నిస్తున్నారు అనే కక్ష, అసూయతో ఏదో ఒక విధంగా అమర్ రాజా పరిశ్రమను మూసి వేయించాలి అని తీవ్ర ప్రయత్నం చేసింది. గతంలో ఇచ్చిన భూములు కూడా వెనక్కి తీసుకున్నారు. పర్యావరణ అనుమతులు, తనిఖీల పేరుతో నిత్యం ఇబ్బంది పెట్టి తెలంగాణాకు పంపారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ.. రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిన సంస్థ అమర్‌రాజా కంపెనీ ఇప్పుడు సొంత రాష్ట్రం వదిలి పొరుగు రాష్ట్రానికి వెళ్లడానికి కారణం స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం కాదా అని ప్రశ్నించారు. ఈ చర్యతో నేడు రాయలసీమ ప్రాంతానికి అతి పెద్ద ద్రోహం చేసిన సీఎంగా జగన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.

అంటువ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగర శివారు ప్రాంతాల్లో అంటువ్యాధులు త్వరగా ప్రబలుతాయని, అవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎంతైనా అవసరమని హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన అన్నారు. హోప్‌విన్ హాస్పిటల్స్, యువ నార్సీం హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాత గుంటూరులోని ప్రగతినగర్‌లో 'ఉచిత మెగా వైద్య శిబిరం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలలో ఎదురయ్యే అనారోగ్య సమస్యలు పట్ల అవగాహన ఎంతైనా అవసరమనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు చెప్పారు. అనంతరం హోప్‌విన్ హాస్పిటల్స్ ఫౌండర్, సీనియర్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవడం ఎంతైనా మంచిదన్నారు. లేకుంటే వ్యాధి తీవ్రంగా మారి ప్రాణాంతకం కావచ్చని సూచించారు. పేదలకు తమ హాస్పిటల్స్‌లో అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. 3వ డివిజన్ కార్పొరేటర్ పోలవరపు జ్యోతి, వెంకటేశ్వరరావులు హోప్‌విన్ హాస్పిటల్స్ వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయ మని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 400మంది ఉచితంగా పరీక్షలు చేయించుకుని మందులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో హోప్‌విన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ బషీరుద్దీన్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రాహుల్‌రెడ్డి, మేనేజర్ పి.నాగేశ్వరరావు, వార్డు మెంబర్స్ రమేష్, సైదా, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ షమ సుల్తాన

నేడు ఈడబ్ల్యూఎస్‌పై రౌండ్ టేబుల్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన విజయవాడ, గాంధీనగర్‌లోని అలంకార్ కాంప్లెక్స్‌లోని హోటల్‌లో ఉదయం 10 గంటలకు ఈడ బ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బీసీ నేతలతో పాటు రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తులు, మేధావులు పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని 26 జిల్లాల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులు పాల్గొనాలని కోరారు.

ఓటు ప్రతి పౌరుడి మౌలిక హక్కు

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి పునాదిలాంటి ఓటు హక్కును కలిగి ఉండటం దేశ పౌరుడిగా మౌలిక హక్కు అని, అలాంటి ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు ప్రజలు ముందుకురాకపోవటం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదకరమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఒక్కరు కూడా నమోదు చేసుకోలేదని, కొన్ని చోట్ల ఒకరో ఇద్దరో నమోదు చేయించుకున్నారన్నారు. ఓటు నమోదు పట్ల ప్రజల్లో నెలకొన్న అలసత్వంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగించారన్న వ్యాఖ్యలు వినపడుతున్న నేపథ్యంలో తమ ఓటు ఉందో లేదో అని పరిశీలించుకునేందుకు కూడా ప్రజలు సమయాన్ని కేటాయించకపోవటం దురదృష్టకమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వినియోచుకోనివారు ప్రశ్నించే హక్కుని కోల్పోతారన్నారు. మన బతుకుల్ని, ముందుతరాల వారి భవిష్యత్‌ని ప్రభావితం చేసే వజ్రాయుధం లాంటి ఓటు హక్కును కలిగి ఉండాలన్నారు. ఆదివారం జరిగే ఓటు నమోదు ప్రత్యేక డ్రైవ్‌ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా శేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ జిల్లా తెలుగు యువత ఉపాధ్య క్షులు కొండేపు శేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలను గుంటూరు అర్బన్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు నగర అధ్య క్షులు డేగల ప్రభాకర్ కేక్‌ను కట్ చేసి శేఖర్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజే శారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న శేఖర్ రానున్న రోజుల్లో మంచి పదవుల్లో ఉండాలని ఆకాంక్షించారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా శేఖర్ యాదవ్ వారి మిత్ర బృందం తరఫున పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవా లని, పార్టీలో దినదినాభివృద్ధి చెందాలని ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో యర్రగోపు నాగేశ్వరరావు, చౌదరి శ్రీను, షేక్ సిరాజు, హమ్మద్ షీఫ్, కన్నెగంటి బాలు, బండ్లమూడి మధు, మాల్యాద్రి, రాంబాబు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్య శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించు కుని స్థానిక బాలాజీరావుపేటోలోని భవిత సెంటర్‌లో హ్యాపీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక అవసరాలున్న దివ్యాంగులు ఆత్మన్యూనతా భావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. హ్యాపీ హాస్పటల్స్ అధినేత డాక్టర్ పావని ప్రియాంక దివ్యాంగ బాలబాలికలకు వైద్య పరీక్షలు నిర్వ హించి అవసరమైన మందులు అందజేశారు. భవిత సెంటర్ విద్యార్థులకు చేయూత అందచేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.భానుమతి తెలిపారు. ఎంఈవో లక్ష్మీనారాయణ, ఇఈడి టీచర్ సునీత, భవిత సెంటర్ నందు విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యాపరమైన ప్రోత్సాహం, వారి అభ్యసన అభివృద్ధిని వివరించారు. బాల బాలికలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె.మీరా, సునీల్‌కుమార్, ఎమ్మార్సీ సిబ్బంది శ్యాంబాబు, శ్రీదేవి, సుభాని, తిరుపతమ్మ, జయమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు: ఈ నెల 8న టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొన్నూరు పర్యటనలో భాగంగా 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొంటారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మూడున్నర ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో విఫలమైందని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావలసిన అమర రాజా బ్యాటరీస్ పరిశ్రమ తెలంగాణ తరలిపోయిందని దీనికి కారణం వైసీపీ ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఒక పక్క ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకునే నాథుడే లేడన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ వినూత్న కార్యక్రమమే రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమమని అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. సమావేశంలో మండల, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇదేం ఖర్మ రాష్ట్రానికి మినీ పాంప్లెట్, పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లిలో ఎమ్మెల్యే ఆర్కే విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పట్టణంలో నిర్మాణ పనులు జరుగుతున్న రజక కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించి ఫిబ్రవరి చివరి నాటికి కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి చేయాలని ఎంటీఎంసీ అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ప్రకాష్ నగర్ సెంటర్లో నిర్మాణం పూరైె ప్రారంభోత్సవానికి సిద్ధమైన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను పరిశీలించి వారం రోజులలో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని కార్పోరేషన్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ కేర్ సెంటర్ బ్యూటిఫికేషన్ విషయంలో అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎంటీఎంసీ అధికారులతో పాటు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

విశాలాంధ్ర-గుంటూరు : పరిశ్రమల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదని, చంద్రబాబు తెచ్చిన కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం తప్ప ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని టీడీపీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జ్ నసీర్ అహ్మద్ అన్నారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రానికి కొత్తగా తెచ్చిన పరిశ్రమ ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో పెట్టుబడులు పెట్టిన సంస్థలు... నేడు జే ట్యాక్స్ చెల్లించలేక పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలంటే ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ కంటే ముందు తాడేపల్లి ప్యాలెస్‌కి వెళ్లి జగన్ రెడ్డిని ప్రసన్నం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి బోర్డును వైసీపీ నేతల పునరావాస కేంద్రంగా మార్చి సలహాదారుల పేరుతో కోట్ల రూపాయలు దోచిపెడుతున్నారన్నారు. అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ పోవటం కాదు, ప్రభుత్వమే పొమ్మంటుంది అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడటం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. యల్లావుల అశోక్, గోళ్ళ ప్రభాకర్, బొబ్బిలి రామారావు, గుడిమెట్ల దయారత్నం, హుస్సేన్, జాగర్లమూడి పాల్గొన్నారు.

8న కేఎల్‌యూలో నిర్మాణ శైలిపై వెబినార్

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 8న నిర్మాణ శైలిపైన అధునాతన టెక్నాలజీతో పాటు నివాస సముదాయాలలో చోటుచేసుకున్న మార్పులు, నూతన ప్రాదేశిక అవసరాల కోసం స్వీకరిస్తున్న నూతన విధానాలపైన వెబినార్‌ను నిర్వహిస్తున్నట్లు కేఎల్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సెల్వరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వెబినార్‌కు ప్రముఖ ఆర్కిటెక్చర్ డాక్టర్ ఏఆర్ చేతన్ శివప్రసాద్ పాల్గొని ఆర్కిటెక్చర్ విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈయన సుమారు 25 సంవత్సరాల అనునభవం కలిగిన అధ్యాపకులు అని పేర్కొన్నారు. రానున్న తరాల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలలో ప్రవేశపెట్టిన అనేక మార్పుచేర్పులపై చర్చించడానికి ఈ వెబినార్ ఒక వేదిక కానుందని వారు తెలిపారు. సాయంత్రం 3 గంటల నుంచి 4:30 గంటల వరకు జరిగే ఈ వెబినార్‌లో ఆసక్తి కలిగిన వారందరూ ముందుగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. https://forms.gle/UoJZVn7B7Tj24rug6 లింకుతో ప్రతిఒక్కరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, విభాగ డీన్ డాక్టర్ ఎ.ప్రియ, అసిస్టెంటు ప్రొఫెసర్ ఆచార్య సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవులూరులో అడ్రస్ లేని పారిశుధ్యం

విశాలాంధ్ర-మంగళగిరి: నవులూరు సచివాలయం-2 మక్కెవారి పేట పరిధిలో పారి శుధ్యం లోపించి, ప్రజా ఆరో గ్యానికి ఆటంకంగా మారింది. మంచికలపూడి ఏసు రత్నం, ఈపూరి పిలే మోన్ ఇంటి మధ్య ఓ ఇంటి యజమానికి చెందిన సొంత నడక దారిగా చెప్పుకుంటున్న స్థలంలో మురుగు చేరి, మురుగు పారుదల లేక స్థాని కులకు ఇబ్బందికరంగా మారింది. అయితే స్థానికులు ఇలా బయటకు మురుగు వదలడం కరెక్ట్ కాదు అని ఆ ఇంటి యజమానిని అడిగితే, ఇది నా స్థలం నా ఇష్టం మీరెవరు నన్ను అడగటానికి అని ప్రశ్నించిన వారితో గొడవలు. ఈ మురుగులో వారి బాత్రూంస్ నుంచి వచ్చే వ్యర్ధపు నీరు, మూత్రం, గేదెలు పేడ, వాటి మూత్రం, వ్యర్థంగా వచ్చే ప్రతి నీటి బొట్టు ఆ ఖాళీ స్థలంలో చేరి స్థానికులకు అసౌకర్యంగా, ఇబ్బందిగా మారింది. దుర్వాసన వస్తుంది. దోమలు, కుక్కలు, అప్పుడప్పుడు పందులు ఇంకా ఈగలు, పురుగులు చేరి అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయనే భయం ఇక్కడ స్థానికులను వెంటాడుతోంది. కావున సంబంధిత అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

LOSS OF PASSPORT

I, **BATTULA PREM KUMAR** S/o. Battula Hanumantha Rao, R/o. Flat No.301, Temple Tree Park Apartment, B-Block, Nallapadu, Guntur, Guntur District, A.P. I lost my original passport no. **U3285298** on **December 1, 2022**, while I was traveling from the Internet Center in Lakshmipuram to my house in Nallapadu, Guntur. If anybody finds it, please inform me.

Cell: 93914 98695

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE:: GUNTUR
E.P.No.134/2022 IN O.S.No.1210/2020

Between:
Nuthikattu Siva Prasad - Plaintiff
AND
Jadda Jyothi Raju - Defendant

పై నంబరు గల దావాలో వాది అయిన నా క్లయింటు వద్ద ప్రతివాది వాది డబ్బును అప్పుగా తీసుకొని నా క్లయింటు అయినవాది పేరుతో ప్రోనోటు వ్రాసి నందున సదరు ప్రతివాదినుండి బాకీ వసూలు నిమిత్తము వాది ప్రతివాదిపై ప్రోనోటు కేసువేసిన దరిమిలా ప్రతివాది అయిన **జద్దా జ్యోతి రాజు** గారు పలుమార్లు శ్రీ కోర్టు వారినుండి నోటీసులు వగైరాలు పంపినను కావాలనే వుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున **ది.12-12-2022న ఉదయము గం.10.30 నిలకు** స్థానిక శ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గుంటూరు వారి సమక్షములో జరుగు వాయిదాకు మీరు ప్రత్యక్షముగా కానీ మీచే నియమించబడు వకీలుగారి ద్వారా కానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీయొక్క అభ్యంతరములు తెలియచేయుటకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తము శ్రీ కోర్టువారు ఆర్డరు వేసి యున్నారు కావున సదరు వాయిదా తేదీన ప్రతివాది అయిన మీరు పై తెల్పిన విధముగా హాజరు కానీ యెడల సదరు మీపై వేసిన పై నంబరు గల కేసు మీయొక్క పరోక్షములో శ్రీ కోర్టువారిచే తీర్మానము జరుగునని ఈ పేపరు ప్రకటన ద్వారా ప్రత్యామ్నాయ సర్వీసు నిమిత్తము ఇందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా తేది : 12-12-2022

చుండూరు సత్యసాయి బాబు,
న్యాయవాది, గుంటూరు
సెల్ : 9392356995

పిల్లల మెదడుకు పదును క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : క్విజ్ పోటీలు పిల్లల మెదడుకు పదునుపెడుతుందని గుంటూరు న్యూమిస్మాటిక్ అండ్ ఫిలాటలిక్ సొసైటీ కార్యదర్శి ఎంవీఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై శనివారం సాయంత్రం ఎంవీఎస్ ప్రసాద్ నిర్వహణలో.. అరసం జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లా రవి అధ్యక్షతన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఎస్ ప్రసాద్, బుల్లా రవికుమార్ మాట్లాడుతూ క్విజ్ పోటీల వల్ల వ్యక్తిత్వ వికాసం.. అలాగే పోటీ పరీక్షలకు బాల్యంలోనే పునాది వేసినవాళ్లమవుతామన్నారు. లోకజ్ఞానంతో పాటు చారిత్రక అంశాలైన చరిత్ర, సామాజికమైన పరిజ్ఞానం పెరుగుతుందని చెప్పారు. ప్రపంచ స్థాయిలో జరిగే నూతన విధి, విధానాలు క్విజ్ పోటీలు వల్ల తెలుస్తాయని వివరించారు. క్విజ్‌తో విద్యార్థులకు చురకుదనం, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. క్విజ్ చదువులో అంతర్భాగమని, పాఠశాలలో కూడా నెలకొకసారి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించాలని, జ్ఞానాభివృద్ధి, పోటీతత్వాన్ని పెంచుతాయని తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన భారతీయ రైల్వేల ఎగ్జిబిషన్‌లో ఛాంపియన్‌గా ఎంపికైన ఎంవీఎస్ ప్రసాద్‌ను అభ్యుదయ రచయితల సంఘం పక్షాన అరసం జాతీయ కార్యదర్శి పెను గొండ లక్ష్మీనారాయణ, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూ రు శివప్రసాద్ శాలువాతో ఘనంగా సత్కరించారు. కెఎల్‌పీ, బాలకుటీర్, సీతారామయ్య స్కూల్, కొండవీడు స్కూల్, కన్న స్కూల్స్ నుంచి సుమారు 7గ్రూపులుగా 21మంది విద్యార్థులు ఈ క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గుంటూరు విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మురకొండ మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఎస్ ప్రసాద్

నేటి కార్యక్రమాలు : గుంటూరు విశాలాంధ్ర పుస్తక మహోత్సవాలలో భాగంగా అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీ నారాయణ అధ్యక్షతన ఆదివారం సాయంత్రం ఆరున్నర గంటలకు స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సాహిత్య పరిశోధకుడు పడాల రామారావు శత జయంతి సభ జరుగుతుంది. కోస్తా సమయం సంపాదకులు పడాల వీరభద్ర రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్‌లు ముఖ్య వక్తలుగా పాల్గొని మాట్లాడనున్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్లు అందజేత

విశాలాంధ్ర-యద్లపాడు : రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా దివ్యాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేలా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఉపయోగపడుతుందని జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం శివపార్వతి తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన యద్లపాడులోని భవితా కేంద్రంలో దివ్యాంగులైన ఐదుగురు విద్యార్థులకు వీల్‌చైర్లు శనివారం అందజేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శివపార్వతి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోరని, వారికి సరైన ప్రోత్సాహం ఇస్తే గొప్ప విజయాలను సాధించగలరని అన్నారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం కలిగించే విధంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, అబ్దుల్ సత్తార్, అప్పారావు, గౌస్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు జడ్పీ పాఠశాల విద్యార్థి

విశాలాంధ్ర-శావల్యాపురం : అన్నమయ్య జిల్లాలో జరగ బోయే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరఫున ప్రాతినిథ్యం వహించేందుకు శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థి ఓర్సు చిన్నయ్య అండర్-17, 14 జట్టుకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనిగిరి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. నవంబర్ నెల 30వ తేదీన వినుకొండ మండలం చీకటీగలపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో జరిగిన స్కూల్ గేమ్స్‌లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జనవరి నెలలో అన్నమయ్య జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం పులిపాటి శ్రీనివాసరావు, పీడీ రాధాకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ ముట్లూరి ప్రసాద్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సహచర విద్యార్థులు అభినందించారు.

ఆర్థిక ప్రణాళిక తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-నూజెండ్ల : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం 2023-24 ఏడాదిలో గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళిక తయారు చేయడానికి సచివాలయ పరిధిలో ఉన్న ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు సిబ్బందితో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీపీఓ విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. రోజుకు రెండు సచివాలయ పరిధిలోని సిబ్బందితో సమావేశ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జిలాని భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ప్రసాద్, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, సిబ్బంది హాజరయ్యారు.

అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

విశాలాంధ్ర-అమరావతి : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ మండల అభివృద్ధి ప్రణాళికలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు తయారీపై శనివారం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతరావు, ప్రత్యేక అధికారి కాంతారావు, మండల స్థాయి అధికారులు, అత్తలూరు, దిడుగు, మునగోడు, ముత్తాయపాలెం పంచాయతీలకు చెందిన ఫ్రంట్ లైన్ వర్కర్స్, గ్రామ స్థాయి ఫెసిలిటేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతకు ప్రతిరూపం జగన్ పాలన

విశాలాంధ్ర-నూజెండ్ల: ముఖ్యమంత్రి జగన్ పాలన పారదర్శకతకు ప్రతిరూపం అని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని పువ్వాడ గ్రామపంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు దేశం అంతా ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాలనను సామాన్యుని చెంతకు తీసుకొచ్చారని అన్నారు. సర్పంచులు దోప్పలపూడి బిక్షాలు, కంచర్ల బాబు, ఎంపీపీ మేడమ్ జయరాం రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు జడ్డ సుబ్బులు రామయ్య, మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయాలి: మారుతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి టిడ్కో గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని, జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతివరప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శనివారం పట్టణ పరిధిలోని 57 ఎకరాలలో నిర్మించిన టిడ్కో గృహాలను సీపీఐ బృందం పర్యటించింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరప్రసాద్ మాట్లాడుతూ ఈ మూడేళ్ల కాలంగా వైసీపీ ప్రభుత్వం టీడీపీపై ఉన్న కోపాన్ని టిడ్కో ఇళ్ల లబ్ధిదారులపై చూపిస్తుందని, ప్రభుత్వ తీరుకు పేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర వ్యాపితంగా అనేక పోరాటాలు నిర్వహించిందని, 2020 మార్చి 15వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను సమీకరించి ఆక్రమణ కార్యక్రమాన్ని తలపెట్టి ముందుకు సాగుతున్న క్రమంలో ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ నాయకులను, కార్యకర్తలను, లబ్ధిదారులను అరెస్టులు చేయించిన విషయాన్ని గుర్తుచేశారు. స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక తోడ్పాటును అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మాటలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోక జగనన్న కాలనీలన్నీ నిర్మాణానికి నోచుకోకపోవడంతో లబ్ధిదారులు అల్లాడుతున్నారని అన్నారు. ఇల్లు నిర్మించుకోకపోతే తిరిగి స్థలాలను స్వాధీన పరుచుకుంటామని అధికారులు బెదిరిస్తున్నారన్నారు. ఇల్లు నిర్మించుకోలేక అధికారుల వేధింపులు తట్టుకోలేక అల్లాడుతున్న పేద ప్రజలకు సీపీఐ వెన్నుదన్నుగా నిలిచి పోరాటానికి సిద్ధమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన మున్సిపల్ కార్యాలయాల వద్ద అలాగే మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించి వినతిపత్రాలు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు బొంతా భగత్‌సింగ్, చౌటుపల్లి నాగేశ్వరరావు, రంగయ్య, బొంతా శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోనూ హాకీకి ఆదరణ

విశాలాంధ్ర-ఈపూరు : జాతీయ క్రీడ హాకీకి గ్రామీణ ప్రాంతాల్లో సైతం మంచి ఆదరణ ఉందని, విద్యార్థులు క్రమశిక్షణతో నేర్చుకొని ప్రతిభగల క్రీడాకారులుగా ఎదగాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకట్రావు అన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాలలో ఈ నెల 1న నిర్వహించిన అంతర్ కళాశాల పురుషుల హాకీ పోటీలలో మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ఎంపీఈడి ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోయ శివ మంచి ప్రతిభ కనబరిచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికై బెంగళూరు సిటీ యూని వర్సిటీలో ఈ నెల 11వ తేదీ నుంచి జరిగే అంతర్ విశ్వవిద్యాలయ హాకీ పోటీల్లో పాల్గొని నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు శనివారం తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక పునరుత్తేజానికి క్రీడలు దోహదం చేస్తాయని, ప్రస్తుతం విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పుల మూలంగా విద్యార్థులకు క్రీడల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శిస్తున్నాయని, విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కావడం వల్ల శారీరకంగా మానసికంగా బలహీనంగా అవుతున్నారని, క్రీడల వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చే అవకాశం ఉన్నాయని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థి బోయ శివను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఎం.సురేష్ కుమార్, ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు తదితరులు అభినందించారు.

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-క్రోసూరు : జగనన్న కాలనీలో సీపీఐ బృందం శనివారం పర్యటించింది. మండల కేంద్రమైన క్రోసూరులో జగనన్న కాలనీలో పరిశీలించిన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఇల్లు లేని పేదలందరికీ స్థలాలిచ్చి ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. పట్టణాలలో సెంటు, గ్రామాలలో సెంటున్నర ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర పిలుపుమేరకు అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోవడం లేదన్నారు. ఇల్లు నిర్మించుకోకపోతే తిరిగి స్థలాలను స్వాధీనపరచుకుంటామని బెదిరిస్తున్నారని అన్నారు. మండల సీపీఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకోలేక వారి వేధింపులు తట్టుకోలేక అల్లాడుతున్న పేద ప్రజలకు సీపీఐ అండగా నిలిచి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజవర్గ రైతు సంఘం నాయకులు కంచ్చేటి పెద్దబ్బాయి మాట్లాడుతూ పేదలకు న్యాయం చేసే వరకు రైతు సంఘం, సీపీఐ పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, ఎస్ఎఫ్ జిల్లా నాయకులు పోతుగంటి నాగరాజు, యాదగిరి, నల్లగొండ ముత్యాలమ్మ, నాగలక్ష్మి, పి.వెంకటేశ్వరరావు, తిరుపతమ్మ, అనురాధ, వినుకొండ బాజీ, సైదులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

రెంటాల మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మృతి

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని రెంటాల గ్రామ మాజీ సర్పంచ్ పేరం శ్రీనివాసరెడ్డి(45) శుక్రవారం రాత్రి గుంటూరు పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇటీవల స్వామి మాల ధరించిన శ్రీనివాసరెడ్డి శబరిమల స్వామి దర్శనానికి వెళ్లి అనారోగ్యానికి గురై వారం రోజుల కిందట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన 2010 నుంచి రెండు సంవత్సరాల పాటు రెంటాల గ్రామానికి సర్పంచ్‌గా పనిచేశారు. మృతునికి భార్య లక్ష్మమ్మ, కుమారుడు వెంకటరెడ్డి, కుమార్తె కళ్యాణి ఉన్నారు. ఆయన మృతి పట్ల ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కరెడ్డి, పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

అజయ్‌ను పరామర్శించిన ఆర్‌కె నాయుడు

విశాలాంధ్ర-వినుకొండ : పల్నాడు వార్త జిల్లా ఇన్‌చార్జ్ ఆవుల అజయ్‌ను వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్‌కె నాయుడు వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఇలాంటి దుర్ఘటన జరగటం బాధాకరమైన విషయమని తెలిపారు. సంఘటన గురించి వివరాలు తెలుసుకున్నారు. సమాజానికి నిజాన్ని తెలియచేసే జర్నలిస్టుల మీద ఇటువంటి అఘాయిత్యాలు చాలా దారుణమని ఖండించారు. వారికి వారి కుటుంబానికి అలాగే జర్నలిస్టు మిత్రులందరికీ కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలియజేశారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండలంలోని ఓర్వకల్లు మాజీ ఎంపీటీసీ పూల కోటేశ్వరరావు గృహంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశంలో డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి కార్యకర్త, నాయ కులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేసి వారికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని భరోసా ఇవ్వాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలు తమకు ఇదేం కర్మ అని భావిస్తున్నారని.. ఈ ఉద్దేశ్యంతోనే అధినేత చంద్ర బాబు ఈ కార్యక్రమాన్ని తెచ్చారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనతో నష్టపోయిన వారికి అండగా ఉండేందుకే చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారన్నారు. వైసీపీ సర్కార్ ఆగడాలు ప్రజలకు వివరిస్తూ చైతన్యపర్చడం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగం, మహిళలపై పెరిగిన అఘా యిత్యాలు, అత్యాచారాలు క్షీణించిన శాంతిభద్రతలు, ధరల పెరుగుదల, మద్యం మత్తు పదార్థాల వాడకం, అన్నదాతల సమస్యలపై వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఇంటింటికి వెళ్లి ప్రత్యేకంగా సిద్ధం చేసిన కిట్లను పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, పాటిబండ్ల బాపిరాజు, నల్లమేకల వెంకటేశ్వర్లు, నల్లజాల సదాశివరావు, పాడిబండ్ల బాలయ్య, షేక్ కాసుల, పసుపులేటి పాపిరెడ్డి, పొన్నెకంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం

విశాలాంధ్ర-అమరావతి : అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా దోచుకున్న వారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి అమరావతి-క్రోసూరు రోడ్డు నుంచి ముత్తాయపాలెం గ్రామం వరకు రూ.30 లక్షల అగ్రికల్చర్ మార్కెట్ యార్డు నిధులతో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. త్వరలో అమరావతి-క్రోసూరు డబుల్ లేన్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న జగన్

విశాలాంధ్ర-అమరావతి : దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సొంతిం టి కల తీరుస్తోంది సీఎం జగన్ మాత్రమేనని శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం దిడుగులో శనివారం జగనన్న కాలనీలో మాగులూరి సురేష్ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. జగనన్న ప్రోత్సహంతో సొంతింటి కల నెరవేర్చుకున్న మాగు లూరు సురేష్, రజని దంపతులను అభినందించారు. ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టిన వారు కూడా త్వరలో పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని వాళ్లు.. జగనన్న కాలనీలను విమర్శి స్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని కోరారు. అనంతరం ఎస్సీ కాలనీలో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

గుంటూరు రైల్వే డివిజన్ విద్యుద్దీకరణ

విశాలాంధ్ర-శావల్యాపురం : గుంటూరు రైల్వే డివిజన్ మొత్తం పూర్తి స్థాయిలో విద్యుదీకరణ చేసి కరెంట్ రైళ్ల రాకపోకలు త్వరలో పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ మేనేజర్ మంగళగిరి రామకృష్ణ అన్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా శావల్యాపురం రైల్వేస్టేషన్‌ను డీఆర్ఎం శనివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గుంటూరు నుంచి నంద్యాల వరకు జరుగుతున్న రైల్వే డబ్లింగ్ పనులు పూర్తయితే ఎక్కువ స్టేషన్లలో రైళ్లు ఆగేలా చర్యలు చేపడతామని తెలిపారు. శావల్యాపురం నుంచి కారుమంచి వెళ్ళే మార్గంలో 268 రైల్వేగేటు వద్ద ఆరయూబీ నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసి ఏడాది గడుస్తున్నా ఇంతవరకు పనులను ప్రారంభించలేదని, శావల్యాపురం స్టేషన్‌లో రెండు రైళ్లు మాత్రమే ఆగుతుండడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని విలేకర్లు డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లగా త్వరలో ఆర్‌యూబీ నిర్మాణం ప్రారంభించేలా చర్యలు చేపడుతామని తెలిపారు. సీనియర్ డీవోఎం బాస్కర్ రెడ్డి, సీనియర్ డీఈఈ టీఆర్డీ రవితేజ, టిఏ ప్లానింగ్ ఉమామహేశ్వరరావు, నరసరావుపేట రావు, రైల్వే సిఐ తిరుపతిరావు, ఎస్సై సుభాని, స్టేషన్ మాస్టర్ ఉన్నారు.

విద్యార్థులతో 'ఏ డే విత్ కలెక్టర్'

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: విద్యార్థులు ఉన్నత స్థానాల్లో రాణించాలంటే పెట్టుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి పిలుపు నిచ్చారు. పల్నాడు కలెక్టరేట్ ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శనివారం సాయంత్రం జరిగిన "ఏ డే విత్ కలెక్టర్" కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థుల్లో సంతోషం నింపారు. వారు ఎంచుకున్న లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నప్పటినుంచే విద్యార్థులు సమాజం పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని, తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. విద్యార్థుల్లో ఉన్న అభిరుచులు, ఇష్టాలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా తెలుగు, ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. వినుకొండ నియోజకవర్గం వినుకొండ, శావల్యాపురం, ఈపూరు, బొల్లాపల్లి, నూజెండ్ల మండలాల ప్రభుత్వ గురుకులు, ఉన్నత పాఠశాలు, వసతి గృహాలు, గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తాం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : విభిన్న ప్రతిభావంతులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని శని వారం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండ పంలో ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల మధ్య కేక్ కట్ చేసి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలు నిజమైన దివ్యాంగులకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐఈడి టీచర్ మేరీ మాట్లాడుతూ భవిత కేంద్రా లను విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కేంద్రాలలో ఫిజియోథెరిపితో పాటు ఆపరేషన్లు, యంత్ర పరికరాలు, ఆటపాటలతో కూడిన విద్యను అందజే స్తారన్నారు. ట్రైసైకిళ్ళు, వీల్ చైర్స్, వివిధ పరికరాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఎంపిపి డి. లలితకుమారి, జడ్పిటిసి సభ్యురాలు టి.ఉదయ భాస్కరి, వైస్ ఎంపిపి కౌతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపిటిసి కౌతరపు పద్మావతి, ఎంఈఓ పి. లాజర్, ఐఈడి టీచర్ రత్నాకర్, సిఆర్పిలు, కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శిక్షణ

విశాలాంధ్ర-యద్లపాడు : మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 2వ తేదీన ప్రారంభమైన శిక్షణా కార్యక్రమం శనివారం కొనసాగింది. వారం రోజుల పాటు ప్రజా ప్రతినిధులకు, వివిధ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లా పరిషత్ సీఈవో జి.శ్రీనివాసరెడ్డి, బాపట్ల ఈటీసీ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఇదేనా.. సంక్షేమ పాలన..?

విశాలాంధ్ర-రెంటచింతల: ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చి అన్నీ వర్గాల ప్రజలను దోపిడీ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారని మండల టీడీపీ అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. మొదటగా మిట్టగుడిపాడు గ్రామం నందు "ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బిరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అభివృద్ధి అధోగతి పాలైయిందని, నమ్మి ఓటేస్తే ఏ ఒక్కరిని వదలకుండా ప్రజలందరినీ దోచేస్తున్నారని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం నేత చేర్రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, దండే శివయ్య, మూలి రాజారెడ్డి, కాపూరి నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం: మంత్రి

విశాలాంధ్ర-కొల్లూరు : పేద వర్గాల ఆర్థిక అభ్యున్నతికి, వారికి మేలు చేయాలన్న సంకల్పంతోనే సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, అయితే ప్రతిపక్ష టీడీపీ ప్రజల ఆర్థిక ఎదుగుదలను ఓర్వలేక దుష్ప్రచారాలకు పాల్పడటం హేయమైన చర్య అని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శనివారం కిష్కిందపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజల్లో వైసీపీకి పెరుగుతున్న ఆదరణ చూసి టీడీపీ అసత్య ప్రచారాలు చేయడం సహేతుకం కాదన్నారు. వారు అధికారంలో ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతోపాటు, ప్రజలను అంధకారంలోకి నెట్టి పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎ..శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ.సత్యనారాయణరావు, జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు పోలిమట్ల ఆనంద్, ఇంటూరి ప్రవీణ్, గుంటూరు రామారావు, ఆమిరిశెట్టి శ్రీధర్, సుగ్గున అశోక్, సర్పంచ్‌లు గుంటూరు నీలాంబరం, సూరపనేని వెంకటేశ్వరరావు, శీలం అంకమ్మరావు, భూపతి కిశోర్, టి.కృష్ణమోహన్, మేకతోటి శ్రీకాంత్, కోట నరేష్, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, వైసీపీ నాయకులు ఘంట శివరంగారావు, నాదెండ్ల సరేంద్ర, ముత్తిరెడ్డి వెంకట సుబ్బారావు, వెనిగళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాలల ధర్మయుద్ధం సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా తెనాలిలో నిర్వహించ తలపెట్టిన మాలల ధర్మయుద్ధ సభను జయప్రదం చేయాలని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఉపాధ్యక్షులు కంభం సురేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రజల హక్కులు, రక్షణ కోసం పొందుపరచినప హక్కులను కాలరాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ఈ నెల 6న తెనాలిలోని అన్నాబత్తుని పురవేదిక వద్ద సాయంత్రం 4 గంటలకు జరిగే సభలో మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ఆదినారాయణ తెలంగాణ రాష్ట్ర మాల మహాసభ అధ్యక్షులు చందా లక్ష్మణ్ బిట్టా, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. తెనాలి, వేమూరు నియోజకవర్గాల్లో అత్యధికంగా ఉన్న మాలలు సమైక్యంగా సభకు తరలిరావాలని సురేష్ కోరారు.

గ్రామంలో కుంటుపడిన అభివృద్ధి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో పాలకవర్గం మధ్య సఖ్యత లేకపోవడం, రెగ్యులర్ కార్యదర్శి నియమించకపోవడంతో గ్రామ అభివృద్ధి కుటుంపడిందని నియోజకవర్గ ముస్లీం మైనార్టీ అధ్యక్షులు సిరాజ్‌ద్దీన్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలకవర్గం ఎన్నికై రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికి 16 వార్డులలో ఏఒక్క వార్డులో కూడా ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధి ఏందుకు జరగడం లేదని ఆయన ప్రశ్నించారు. గతంలో ఏన్నడూ లేని విదంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఆర్థిక సంఘం నిధులు, విద్యుత్ బిల్లుల నెపంతో లాక్కోవడం అధికార పార్టీలో ఉన్న సర్పంచ్‌లే అసంతృప్తిగా ఉన్నారని ఆయన అన్నారు. పరిపాలనాధికారాలు సచివాలయాలకు కట్టబెట్టారని గ్రామాల అభివృదిలో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్పంచ్‌ల సంఘాలు ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సిరాజ్‌ద్దీన్ గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ సభ్యులు ఐకమత్యంగా చర్చించుకుని పంచాయతీకి వచ్చే ఆదాయంతో గ్రామాభివృద్ధి జరిగేలా భాగస్వాములు కావాలని సిరాజ్‌ద్దీన్ కోరారు.

ఘనంగా ఘంటసాల జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-వినుకొండ : కళాసాగరి ట్రస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్, ఘంటసాల జయంతి ఉత్సవాలలో భాగంగా జాషువా కళాప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకట్రావు, సదాశివరావు ఆదిరాములు, కూచి రామాంజనేయులు, రోటరీ అధ్యక్షులు ఏ.శ్రీనివాసరావు, సభ్యులు గిరిబాబు బత్తుల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, గురునాథం, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ ఘంటసాల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కళాకారులు భారీగా విచ్చేసి పాటలు తదితర పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎన్వీకే సుజాత, వ్యవహరించారు సాయంత్రం జరిగిన సభా కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవా పురస్కారాన్ని అసిస్ట్ ఇండియా డైరెక్టర్ రంగారావుకి ఎన్టీఆర్ రంగస్థలం పురస్కారాన్ని సుప్రసిద్ధ రంగస్థలం నటులు గుమ్మడి గోపాలకృష్ణకు అందజేశారు. ఘంటసాల పురస్కారాన్ని నల్గొండకు చెందిన బుద్ధ శ్రీనివాస్‌కు అందజేశారు. అనారోగ్య కారణం వలన సినీనటులు గిరిబాబు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో మొత్తం 100 మంది కళాకారులను సత్కరించడం విశేషం. సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర-వినుకొండ : చిలకలూరిపేటలోని మాదినేని చౌదరయ్య హైస్కూల్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి క్యారమ్స్ సెలక్షన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాలలో బాలబాలికలకు క్యారమ్స్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ పోటీలలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వినుకొండ నుంచి పదవ తరగతి విద్యార్థి బి.శివ గోపికృష్ణ అండర్-17 బాలుర విభాగమునకు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అలాగే నవంబర్ 27 పొన్నూరులోని సెయింట్ థామస్ స్కూల్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి అండర్-14, 17 బాలబాలికల ఫెన్సింగ్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వినుకొండ నుంచి ఎల్.పవన్ పదవ తరగతి విద్యార్థి జిల్లా జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈ నెల 5న కాకినాడలో జరగనున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పాల్గొనేందుకు వెళ్తున్నారని పీడీ కేవీ రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.యేసు బాబు(ఎంఈఓ, బొల్లాపల్లి), ఇన్‌చార్జ్ హెచ్ఎం డి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు రోశయ్య కాంస్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-వేమూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, దివంగత నేత కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఆయన స్వగ్రామమైన వేమూరులో ఆదివారం ఉదయం 11గంటలకు ఆవిష్కరించనున్నారు. స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పర్యవేక్షణలో విగ్రహావిష్కరణ పనులను నిర్వహిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇన్‌చార్జి కొట్టు సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. రాష్ట్ర ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, విశిష్ట అతిథులుగా విచ్చేయనున్నారు. ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మద్దాలి గిరిధర్, అన్నా వెంకట రాంబాబు, అన్నాబత్తుని శివకుమార్, రేపల్లె మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లిఖార్జునరావు, రోశయ్య కుమారుడు కొణిజేటి శివ సుబ్బారావు, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బ చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, ఎన్‌యుడిఎ చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, ఆర్యవైశ్య వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ పాల్గొంటారని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-వేమూరు : జగనన్న లే అవుట్లలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ పి.అర్జునరావు తెలియజేశారు. శనివారం మండలం లోని వేమూరు, వరహాపురం గ్రామాలలో జగనన్న లే అవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వరహాపురం గ్రామంలో గృహాలకు శంఖుస్థాపన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గృహ నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. గృహాలు నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.1,80,000తో పాటు డ్వాక్రా మహిళలకు మరో రూ.35వేలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్ళనిర్మాణాలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి పద్మావతి, ఎంపీడీవో సునాత, హౌసింగ్ డి.ఇ.రవికుమార్, పంచాయితీ కార్య దర్శి చేబ్రోలు నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, సీసీ సాయిలు ఉన్నారు.

ప్రారంభమైన గీతా జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని గీతా జయంతి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక సాధన మండలి బ్రహ్మవిద్యాశ్రమంలో ఆశ్రమ 48వ వార్షికోత్సవము, గీతా జయంతి ఉత్సవాలను శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన, శ్రీకృష్ణ పరమాత్మ పాదుకులకు అభిషేకము, అష్టోత్తర శతనామాలతో పూజ, భగద్గీత పారాయణం నిర్వహించారు. అనంతరం సాధన మండలి అభివృద్ధి కమిటి అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఆదివారం ఉదయం భగద్గీత పారాయణం, కర్పూర యజ్ఞం జరుగుతాయని నిర్వాహకురాలు తెలిపారు. అన్ని దేవాలయాల్లో గీతా జయంతి ఉత్సవాలను నిర్వహించి భావితరాలకు గీతా జయంతి విశిష్టతను తెలియజేయాలని బాపట్ల జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు కోరారు.

సానుభూతి కాదు.. సహకారం అందించాలి

విశాలాంధ్ర-గుంటూరు : దివ్యాంగుల పట్ల సానుభూతి చూపటం కాదని వారిలోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీయడానికి తగిన సహకారం అందించాలని కాకుమాను మండల విద్యాశాఖ అధికారి కెవిఫ్ కెనడీ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా కాకుమాను మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో శనివారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐఈఆర్టీ టీచర్ టి.దయమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేవిఫ్ కెనడి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల జాలి, దయా. కరుణ ప్రేమతో మెలగాలని వారిలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను గుర్తించి, అందుకు అనుగుణంగా వారికి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారికి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. దివ్యాంగులకు పలు ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీని అభినందించిన మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మార్కెట్ యార్డు నూతన కమిటీ ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి (వెంకటేశ్వర్లు) ప్రమాణ స్వీకారం సందర్భంగా కమిటి వైస్ చైర్మన్ కొమిరిశెట్టి రామారావు, డైరెక్టర్లను వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అభినందించారు.

ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి : ఎంపీపీ

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సర్పంచులకు ఎంపీటీసీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు ముందుగానే గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి నివేదికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సిద్ధం చేసుకున్న ప్రణాళికల ఆధారంగానే 15వ ఆర్థిక సంఘం నిధులను కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో చేయవలసిన పనులపై నివేదికలు సిద్ధం చేసుకుని వాటిని అధికారుల ద్వారా ఆన్ లైన్లో కేంద్రానికి సమర్పించాలన్నారు. సర్పంచులు ఎంపీటీసీలు తమ తమ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవసరమైనటువంటి పనులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదరావు, ఈవోపీఆర్డి నెహ్రూ సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: కార్డుదారులకు షెడ్యూల్ ప్రకారం రేషన్ పంపిణీ చేయాలని ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఎండియు నెం.5 వద్ద రేషన్ వాహనం ద్వారా జరుగుతున్న రేషన్ సరుకులు పంపిణీని శనివారం ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అవకవతలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా రేషన్ కార్డుదారులు తీసుకున్న రేషన్ సరుకులను అమ్ముకోవడం, ఇతం వాటికి వినియోగించటం చట్టారీత్యా నేరమని అన్నారు. ఆ విధంగా ఎవరైనా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠినచర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.శ్రీనివాసరావు, ఆర్.ఐ సుబ్బారావు, విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, రేషన్ డీలర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మండలంలో కొనకంచివారిపాలెం గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలను శనివారం నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి పరిశీలించారు. ఆ గ్రామంలో 39,40 నంబర్ల గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఓటర్ కార్డులకు ఆధార్ నెంబర్ల అనుసంధాన ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.శ్రీనివాసరావు,ఆర్.ఐ సుబ్బారావు, రెవెన్యూ సిబ్బంది, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-శావల్యాపురం: వికలాంగుల పట్ల ప్రేమ, అభిమానం కలిగి ఉండాలని ఏంఈఓ మద్దికుంట సాంబశివరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభివద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం భవిత కేంద్రంలోని చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహు మతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పాఠశాల హెచ్మ్ హనుమయ్య, ఐఈఆర్టి కో-ఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, టీచర్స్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే ధ్యేయం

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని తోటమూలలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి అందరం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు అన్నారు. తోటమూలలో పార్టీ కార్యాలయం వద్ద ఆయన శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన తోట మూల కార్యదర్శి షేక్. కరీముల్లా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని గృహ నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఏ మూలకు సరిపోవని, కనీసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆయన తెలిపారు. మండలంలో పార్టీ నూతన శాఖలు ఏర్పాటు చేసి సభ్యత్వాలు నమోదు చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ జగనన్న కాలనీలలో కనీస సౌకర్యాలు లేవని రహదారులు, విద్యుత్ అందుబాటులో లేదని ఆయన విమర్శించారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్మేరా మాట్లాడుతూ వైసీపీ నాయకులు జగనన్న కాలనీలు గ్రామాలుగా ఏర్పడుతున్నాయని ఊదర కొడుతున్నారే తప్పా, నిర్మాణాలు లేవని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి, వనమాలి, గంపలగూడెం పట్టణ కార్యదర్శి గౌర్రాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ హెచ్చరికలతో యంత్రాలకు గిరాకి..

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రెండు రోజులుగా వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో మాగాణి రైంతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని మాగాణి భూములలో ఖరీఫ్ను పురస్కరించుకుని 15 వేల ఎకరాలకు పైగా వరి పంటను సాగు చేయడం జరిగింది. నాట్లు వేసిన నాటి నుంచి ప్రకృతి వైపరీత్యాల, చీడపీడల నుంచి వరి పటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తే పంట కోత దశకు చేరుకుని చేతికి వచ్చే తరుణంలో వాతావరణంలో వస్తున్న మార్పులు అన్నదాత వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. గత వారం రోజులుగా ఆకాశం మేఘావృతం అవుతూ చల్లటి గాలులు వీస్తుండడంతో కోత దశకు వచ్చిన వరి పంట యంత్రాలతో కోత కోయిస్తున్నారు. గత రెండు రోజులుగా వాతావరణ శాఖ అధికారులు చేస్తున్న తుఫాన్ హెచ్చరికలతో యంత్రాలకు డిమాండ్ పెరిగింది. గంలకు రూ. రెండు వేలు పలికిన ధర ప్రస్తుతం రూ. 2,500లకు పైగా ఉందని రైతులు అంటున్నారు. 80 నుంచి 90 శాతం మంది రైతులు వరి పంట కోతకు యంత్రాలను వినియోగిస్తున్నారు. మండలంలో సుమారు 4 వేల ఎకరాల్లో మాత్రమే వరి పంట కోత కోయడం జరిగింది. ప్రకృతి కన్నెర్ర చేస్తే నోటి దాకా వచ్చిన పంట వర్షార్పణం కావాల్సిందేనని పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి ఉండదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రకృతి వైపరిత్యాల కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గిపోయి నష్ట పోతున్నామని ఈ సంవత్సరం పంట బాగా పండిందిలే అనుకుంటున్న తరుణంలో ఆకాశం మేఘావృతం అవుతూ అక్కడక్కడ చిరుజల్లులు పడుతుండడంతో రైతులు ఆందోలన పడుతున్నారు. లేత వరి పైర్లు సాగుచేసిన రైతాంగం అయోమయ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. అటు కోత కోయలేక చూస్తూ ఉండలేక పొలాల వైపు పరుగులు పెడుతున్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి జి. మీరయ్య కైతాంగానికి పలు సూచనలు చేశారు. వాతావరణశాఖ అధికారులు చేస్తున్న హెచ్చరికల నేపధ్యంలో కోత కోసి ఓదెల రూపంలో ఉన్న పంటను కుప్పలుగా వేసుకోవాలని, కోత దశకు వచ్చిన పంటను త్వరితగతిన కోత కోసుకోవాలని, పంట భూముల్లో ఆరబోసిన ధాన్యాన్ని భద్రపరచుకోవాలన్నారు.

అట్టహాసంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా వినుకొండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వినుకొండ మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వినుకొండ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకవర్గం చైర్మన్గా బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్(చిన్నబ్బాయి), వైస్-చైర్మన్గా కొమిరిశెట్టి రామరావు, డైరెక్టర్లుగా మక్కెన వెంకట సుబ్బారావు, రొడ్డా చిన్న పుల్లారెడ్డి, ఏలూరి రాంబాబు, గద్దల రమేష్ బాబు, మద్దికుంట ఆదినారాయణ, గ్రంధిశిల హనుమంతరావు, యల్లనూరి గాలెమ్మ, సింగంశెట్టి లక్ష్మి, కొట్టా నరసమ్మ, మొఘల్ జాహెరా, అచ్చుకట్ల శిరీష, మూడవత్ అరుణ బాయి, ఈర్ల ఆదెమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు మాట్లాడుతూ వినుకొండ మార్కెట్ యార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేలా ప్రతిఒక్కరూ పనిచేయాలని అన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏదో విధంగా న్యాయం చేస్తూనే ఉన్నారని, ఏపీ రాజకీయ చరిత్రలోనే విప్లవాత్మక మార్పులకు, చరిత్రాత్మక నిర్ణయాలకు శ్రీకారం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, పరిపాలన, వ్యవస్థ పరంగా, సంస్థాగతంగా మార్పులు మనకు కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభ్యున్నతికి గత పాలకులు వాగ్దానాలు ఇచ్చి ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేశారని, వారి జీవన విధానం, ఆర్థిక పరిస్థితిలో ఎక్కడా కూడా సరైన గౌరవం, గుర్తింపు లేదని అన్నారు. గతానికి భిన్నంగా ఈనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అణగారిన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో జీవనశైలిని మార్చేందుకు నిర్ణయం తీసుకున్నారని, నామినేటెడ్ పదవులు, సంక్షేమ పథకాల అమలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు ఇలా ప్రతి నామినేటెడ్ పదవుల్లో కూడా సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఈ వర్గాల వారు అందరూ కూడా రానున్న రోజుల్లో జగన్ నాయకత్వంలోనే మా భవిష్యత్‌లు బంగారు బాటలో పయనిస్తాయని భావిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొంతు విశ్రాంతిపై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : రాజకీయ నాయకులారా మీ గొంతులను తగినంత విశ్రాంతి ఇవ్వండి. ఆవేశంగా మాట్లాడితే మీ గొంతులో ఉండే కండరాలు దెబ్బతిని వోకల్ కార్డ్స్ బలహీనపడే అవకాశాలు అధికంగా ఉన్నాయని అడగండి చెపుతాం చర్చా కార్యక్రమంలో పాల్గొన్న స్పీచ్ థెరపిస్టులు, పెతాలజిస్టులు, మానసిక నిపుణులు చెప్పారు. డబ్బుని దాచుకున్నట్లే గొంతునీ భద్రంగా దాచుకోవాలని, అవసరానికి మాత్రమే గొంతుని వాడుకుని అనవసరంగా నిరంతరం మాట్లాడటం మంచిది కాదని సూచించారు. వివిధ అంశాలపై ప్రజా ప్రయోజనాల కోసం ప్రతి వారం వారం నిర్వహిస్తున్న అడగండి చెపుతాం చర్చా కార్యక్రమంలో భాగంగా మాటకు మౌనానికి మధ్యలో శీర్షికన శనివారం స్థానిక రత్నఫార్చ్యూన్ కళ్యాణ మంటపంలో అవగాహన సదస్సు జరిగింది. సినీ దర్శకుడు, కార్యక్రమ నిర్వాహకులు దిలీప్‌రాజా కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. పిల్లల్లో కొందరికి మాటలు సకాలంలో రాకపోవడం, మాట్లాడలేక పోవడం, నత్తి బొంగరు గొంతు, కీసర గొంతు, వినికిడి లోపాలకు ఆధునిక వైద్య విధానంలో చికిత్సలు వచ్చాయని థెరపిస్టు, పేతాలజిస్ట్, రెబ్బా మోహన్, కుమార్ తెలిపారు. చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 13 సంవత్సరాల వరకు అందరి స్వరం ఒకేలా ఉంటుందని, ఆ తర్వాత పురుషుడికి మన స్వరం, మహిళలకు స్త్రీల స్వరం వస్తాయని పేర్కొన్నారు. అయితే వేలిముద్రలు మాదిరిగా ఒక స్వరానికి మరొక స్వరానికి పోలికే ఉండదని ఆయన స్పష్టం చేశారు. పలు వేదికలపై రాజకీయ ఉపన్యాసాలు చేసే రాజకీయ నేతలు, టీచర్లు, అతిగా మాట్లాడేవారికి ఆవేశంగా ఉపన్యాసాలు చేసేవారెందరికో గొంతులో వోకల్‌కార్డ్స్ దెబ్బతిని తమ దగ్గరకు వచ్చి చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు. ప్రముఖ మానసిక నిపుణులు కె.రమణ చర్చలో మాట్లాడుతూ మనిషికి మనసుకి మధ్యన ఉన్న సంబంధం దేవుడికి భక్తుడికి మధ్యన వున్న సంబంధం కన్నా ఎక్కువ అన్నారు. మనసు చెప్పినట్లే మనష్యులు చేస్తారని, మెదడుఉ కన్నా మనసే మనిషిని నడిపించే ప్రధాన సాధం అని చెప్పారు. పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, సిద్దెల మనోహర్, చినరాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)జిల్లా కార్యాలయంలో శనివారం ఈనెల 18వ తేదీన గుంటూరు మెడికల్ కాలేజీలోని జింఖానా ఆడిటోరియంలో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశానికి సంబందించిన గోడ ప్రతిని ఆవిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాష శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ జీఈఎ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆస్కారరావులు ముఖ్య అతిధులుగా, గౌరవ అతిధులుగా ఎస్.రామ్‌కుమార్‌లు పాల్గొంటారన్నారు. ఈ నేపధ్యంలో ఈ సంఘంలోని అన్ని శాఖల ఉద్యోగులు, అన్ని తరగతుల ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ కలసి జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని చాంద్‌బాష పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎల్.పద్మావతి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ సామ్రాజ్యం, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పి. కేశవరెడ్డి, పెన్షన్ విభాగం ప్రధాన కార్యదర్శి సీహెచ్.మత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, నగరశాఖ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రణాళిక తయారీపై శిక్షణ తరగతులు



విశాలాంధ్ర-శావల్యాపురం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జీపిడిపి 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీ ప్రణాళికలు తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు తయారీ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ ఉద్యోగులు, ఉన్నతాధికారులు గ్రామాలకు అవసరమైన ప్రజా మౌలిక వసతులపై సమగ్ర పరిశీలన చేసి నిధులు అవసరం తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ కార్యక్రమంలో సూచించారు. అలానే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, గతంలో ఆగిపోయిన ప్రస్తుతం అవసరమైన పనులపై గ్రామస్థాయిలో అధికారులు సమీక్ష జరిపి సమగ్ర నివేదికను మండల కార్యాలయానికి అందించాలని శిక్షణా కార్యక్రమంలో పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఉప ఎంపిపి చెన్నంశెట్టి రంగారావు, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వరస్వామి, ఏంఈఓ మద్దికుంట సాంబశివరావు, ఇంచార్జీ ఈఓపిఆర్డి రవీంద్ర, సర్పంచ్లు, ఎంపిటీసీలు, కార్యదర్శులు కోమటినేని అశోక్ చౌదరి, ముంద్రు మనోహర్, పాల్గొన్నారు.

అన్ని వర్గాలను దోపిడీ చేస్తున్న జగన్

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : కరెంటు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్ను పెంపు, పెట్రోల్ డీజిల్ ధరలు అధిక రేట్లు, నిత్యవసరాల ధరలు పెంపు, చెత్త పన్ను, ఆస్తి పన్ను అంటూ అన్ని పనులు వసూళ్లు చేస్తూ జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుండా దోపిడీ చేస్తున్నారని, ఒక్కసారి అవకాశం అంటే నమ్మి ఓటేసినందుకు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ మండలంలోని దొండపాడు గ్రామంలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం ప్రారంభించగా జీవీ ఆంజనేయులు హాజరై ఇంటింటికి తిరిగి ప్రజలు పడుతున్న అవస్థల్ని వివరించారు. నిత్యవసరాల ధరలు ఆకాశంలో ఉండి రాష్ట్రంలో పేదలు అర్ధాలతో బ్రతికే పరిస్థితి నెలకొందని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం పరిహారం చెల్లించక, అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతులకు కౌలు రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించక రైతులు నట్టేట ముంచిన అసమర్ధ ప్రభుత్వమని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని భయం గుప్పెట్లో ఆడబిడ్డలు, నిరుద్యోగ యువత, డ్రగ్స్ గంజాయి మత్తులో యువత చిత్తవుతున్నారని అన్నారు. ఎక్కడ చూసిన గుంతలమైన రోడ్లు, ఇసుక, మద్యం మాఫియా, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, దౌర్జన్యాలు దుర్మార్గాలు దాడులు లాంటి చట్ట వ్యతిరేక చర్యలతో రాష్ట్రం అతలాకుతలమవుతుందని వివరించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాలను దోచుకుంటూ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఈ దుష్ట పాలనను ప్రజా కోర్టులో నిలబెట్టి సరైన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైకల్యాన్ని శాపంగా పరిగణించకూడదు : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే బోర్డు ఇచ్చిన అదేశాలు మేరకు 4 శాతం రిజర్వేషన్ ఇన్ ప్రమోషన్ ఫర్ మెంచ్ మార్కు అమలు చేస్తున్న డివిజన్ విజయవాడ మాత్రమే అని డిఆర్ఎం శివేంద్రమోహన్ తెలిపారు. అంతర్జా తీయ వికలాంగుల దినోత్సవం'(పిడబ్ల్యుడి) సంద ర్భంగా శనివారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో 'ప్రత్యేక వికలాంగ ఉద్యోగులకు పదోన్నతి కోసం బెంచ్‌మార్క్ రిజర్వేషన్' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ వైకల్యాన్ని శాపంగా పరిగణించ కూడదన్నారు. ప్రభుత్వం నిరంతర వారికి అండగా ఉంటుందన్నారు. ఏడీఆర్ఎం డి.శ్రీనివాస రావు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) మాట్లాడుతూ వికలాంగులకు రైల్వే పరంగా అందిస్తున్న వివిధ సౌకర్యాల గురించి సవివరంగా వివరించారు.దివ్యాంగుల ప్రయాణీకులకు ప్రయాణ సౌలభ్యం కోసం భారతీయ రైల్వేలు వికలాంగులకు ర్యాంప్‌లు, యాంటీ స్కిడ్ టైల్స్, కేటాయించిన పార్కింగ్, ప్రత్యేక టికెట్ వంటివి ఉన్నాయన్నారు. కౌంటర్లు, నీటి తొట్టెలు, మరుగుదొడ్లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు మొదలైన వాటికి భారతీయ రైల్వే భరోసా ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం కె.శ్రీకాంత్ (ఆపరేషన్స్),సీనియర్ డివిజనల్ పర్సనల్ అధికారి ఎమ్.బి.మురళీధర్, డిపిఓ షేక్ షాహబాజ్ హనూర్ పాల్గొన్నారు.

ఇన్‌టుప్లే 5వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : మొగల్ రాజపురంలోని సిద్దార్థ ఆడిటోరియంలో ఇన్‌టుప్లే స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ న్యాయవాది చలసాని అజయ్ కుమార్, డాక్టర్ శరత్ చంద్ర డాక్టర్ అనిత విచ్చేసి పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లలను క్రమశిక్షణతో పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వారు సూచించారు. ఇన్‌టుప్లే స్కూల్ ఎండీ చేకూరి రాజా మాట్లాడుతూ 20 ఏళ్లపాటు అమెరికాలో ఉన్నామని అక్కడ ప్లే స్కూల్‌లో ఆటలు విద్యను ఎలా అందిస్తున్నారో, అదేవిధంగా ప్లే స్కూల్ విద్యార్థులకు అలాంటి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇన్ టు ప్లే స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ నూతక్కి శ్రీలక్ష్మి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: తూర్పు నియోజకవర్గ పరిధిలోని 57వ డివిజన్‌లోని రాజగోపాల్‌నగర్‌లో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా విద్యుత్ స్తంభాలను ప్రారంబించారు. స్విచ్‌ఆన్ చేసి వీధి దీపాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ రూ.4లక్షల వ్యయంతో 11 విద్యుత్ వీధి దీపాల స్తంభాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పఠాన్ రిహానా, తూర్పు వైసీపీ నాయకురాలు నూరి ఫాతిమా, జీఎంసీ అధికారులు కళ్యాణరావు, విద్యుత్ అధికారులు హుస్సేన్, వైసీపీ నాయకులు నూర్‌ఖాన్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రమేష్, సూరజ్ తదితరులు ఉన్నారు.

పురుగుమందు తాగి కౌలు రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-ఫిరంగిపురం : పురుగుమందు తాగి కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. పోలీసుల వివరాల ప్రకారం నుదురుపాడు గ్రామానికి చెందిన చెలికాని విజయ్ శంకర్(42)కి 3.75 ఎకరాల సొంత పొలం ఉంది. దీనికి తోడు అదనంగా ఫిరంగిపురానికి చెందిన కటికల అప్పారావు వద్ద 9 ఎకరాలు, నుదురుపాడుకు చెందిన కొల్లి గోవింద రెడ్డి వద్ద ఒక ఎకరం పొలాన్ని కౌలుకు తీసుకున్నాడు. పొలంలో ప్రత్తి, మిరప పంటలు వేశాడు. దిగుబడులు లేక పొలానికి పెట్టుబడులు పెట్టి అప్పులపాలయ్యాడు. దీంతో మనస్థాపానికి గురైన విజయ్ శంకర్ ఈ నెల 2వ తేదిన మధ్యాహ్న సయంలో అప్పారావు పొలం వద్ద గడ్డి మందు సేవించాడు. గుర్తించిన స్థానికులు 108 ద్వారా గుంటూరు మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున అతను మృతి చెందాడు. మృతునికి భార్య వెంకట శివకుమారి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఫిరంగిపురం ఎస్సై లక్ష్మీనారాయణ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మహిళల పట్ల వివక్ష తగదు

విశాలాంధ్ర-తాడేపల్లి : సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు సరికాదని జాతీయ రీసోర్స్ పర్సన్ జెండర్ పీపి దేవి అన్నారు. శనివారం కేఎల్ విశ్వవిద్యాలయంలో జరిగిన లింగ వివక్ష వ్యతిరేక సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ భౌతిక దాడులు నియంత్రించలేకపోవడం బాధాకరమన్నారు. ఇదే కొనసాగితే భవిష్యత్తు అందకారంగా మారుతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. బాలుర విద్యతో బాలికల చదువుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఆడపిల్ల జననం లేని చోట మానవుని మనుగడ కష్టతరమవుతుందని అన్నారు. బాలికలకు బాల్య వివాహాలను నియంత్రించాలని, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు అమలు జరుగుతన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల పట్ల గృహ హింస లేదా పని ప్రదేశాల్లో వేదింపులకు గురిచేసినట్లు రుజువైతే కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధ సారధి వర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, సాక్ డైరెక్టర్ పి.సాయి విజయ్, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ సిహెచ్ హనుమంతరావు, సలహాదారు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, అసోయేట్ డీన్‌లు రూతురమ్య, డాక్టర్ వసైజ దేవి తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను గౌరవించాలి

విశాలాంధ్ర-రెంటచింతల : విభిన్న ప్రతిభావంతులను సమాజం గౌరవించాలని స్థానిక ఎంఈఓ ఐ.వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులకు ఆటల పోటీలు చేపట్టారు. విజేతలకు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యమ్మ, శివారెడ్డి, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలోని భవిత విద్యా కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. మానసిక వికలాంగులకు విద్యా బోధన ఎలా చేయాలి అనే అంశంపై ఎంఈఓ తెనాలి ఇందిరా మాట్లాడారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుందరి, ఎం.ఎల్లమంద, స్వప్న కుమారి పాల్గొన్నారు.

మార్చిలో షిరిడి సాయికి కోటి రుద్రాక్ష అభిషేకం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆంధ్ర శిరిడిగా పిలవబడుతున్న ముత్యాలంపాడు శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శివ కేశవ స్వరూపంగా కొలువైయున్న సమర్థ సద్గురువు షిరిడి సాయినాథునికి శోభకృత్ నామ సంవత్సరారంభ పర్వదినాలలో మార్చి 28వ తేదీ మంగళవారం కోటి రుద్రాక్ష అభిషేకం నిర్వహిస్తున్నట్లు మందిర గౌరవాధ్యక్షులు డాక్టర్ పి గౌతమ్ రెడ్డి తెలిపారు. ఉదయం మూడు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు నిర్విరామంగా రుద్రాక్షాభిషేక కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ బృహత్తర యజ్ఞానికి నేపాల్ ప్రాంతంలోని కాట్మండు తదితర ప్రాంతాల నుంచి కోటి రుద్రాక్షలు సేకరిస్తున్నట్లు తెలిపారు. సేకరించిన కోటి రుద్రాక్షలను శుభ్రపరచి రంధ్రం వేసి రాగి తీగతో 108 రుద్రాక్షల చొప్పున దండగా తయారు చేసి వాటిని గోక్షీరంతో శుద్ధిచేసి సాయినాథునికి అభిషేకం చేస్తామని తెలిపారు. రుద్రాక్షాభిషేక కార్యక్రమానికి పీఠాధిపతులు, మఠాధిపతులు విచ్చేస్తున్నట్లు తెలిపారు. రుద్ర నమక చమక, దుర్గా, నారాయణ, ఆయుష్య, పవమాన, విష్ణు, సూక్ష్మ క్రిమి సంహారిక, నవగ్రహ, నక్షత్ర, భూ,సర్ప, మన్యు, సరస్వతీ, సూర్య సూక్తములతో భక్తులచే స్వయంగా అభిషేకం చేస్తున్నట్లు తెలిపారు. 108 రుద్రాక్షలతో చుట్టిన దండలను భక్తులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

రౌడీషీటర్ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): రౌడీషీటర్ అనుమానాస్పద మృతి చెందిన ఘటన శనివారం గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఊర్మిళానగర్‌కు చెందిన పూలకృష్ణకుమార్(40) భవానీపురం పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. నిత్యం మద్యానికి బానిసైయ్యాడు. కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందాడు. మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.